## రామగిరిలో సిసి రోడ్ పనులు ప్రారంభం

రామగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



భూమి పూజ చేస్తున్న సర్పంచు మీనిగి నాగరాజు

రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు.. రామగిరి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీల్లో పెద్దమ్మ గుడి వరకు 130 మీటర్లు పొడవున సిసి రోడ్ల పనులకు స్థానిక సర్పంచు మీనిగి నాగరాజు పూజ చేసి ప్రారంభించారు.

## వృత్తి విద్యా కోర్సులను ఎంపిక చేసుకోండి

### – ప్రిన్సిపాల్ జాఫర్

అగళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కర్ణాటక బ్యాంకులో పనిని పరిశీలిస్తున్న విద్యార్థులు

వృత్తి విద్య కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఆ కోర్సు ద్వారా ఎలాంటి ఉద్యోగాలు ప్రయోజనాలు పొంద వచ్చు అన్న విషయాన్ని ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అగళి ఆదర్శ పాఠశాల ఇంటర్మిడియెట్ విద్యార్థులను అగళి కర్ణాటక బ్యాంకుకు తీసుకెళ్లి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ ఎనేబుల్ తదితర విషయాలపై వృత్తి విద్యా టీచర్ చంద్రబాబునాయుడు వివరించారు. వృత్తి విద్యాకోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో స్థిర పడ్డారని, మీరు కూడా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఫర్ పాల్గొన్నారు.

## సీనియర్ బిజెపి నాయకునికి పరిపూర్ణానంద స్వామిచే సన్మానం

అగళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

పెనుకొండ పట్టణంలో బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి హాజరై ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ బిజెపి నాయకులకు స్వామీజీ సన్మానం చేశారు. స్వామిజీకి కూడా మాజీ అసెంబ్లీ కన్వీనర్ వీర చిక్కప్ప, సన్మానం చేశారు. వీర చిక్కప్పకు పరిపూర్ణానంద స్వామికూడా సన్మానం చేశారు.రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పరిపూర్ణానంద స్వామి అవసరం ఎంతైనా ఉందని వీర చిక్కప్ప అన్నారు. వారి ఆశీస్సులు మాకు కావాలన్నారు.

## అగళి ఎస్ఐగా వీరేష్

అగళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గత నాలుగుసంవత్సరాలనుంచి అగళి పోలీస్ స్టేషన్‌లో మహిళా ఎస్ఐలే పనిచేశారు. ముందుగా కృష్ణమణి,దివ్య, ప్రస్తుతంలావణ్యలు పని చేస్తుండగా బదిలీపై తిరుపతికి వెళ్లారు. సదరు స్థానంలో అగళి ఎస్ఐగా పుట్టపర్తిలో పని చేస్తున్న వీరేష్‌ను నియమించినట్లు ఎఎస్ఐ శ్రీరాములు తెలిపారు.

## ఎన్ని రోజులు పనిచేశామని కాదు ఎంత బాగా పని చేశామన్నది ముఖ్యం

### – అందుకు నిదర్శనం ఆ ఎంపిఎస్ ఉపాధ్యాయుడు

అగళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయున్ని చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్న విద్యార్థులు

మండల పరిధిలోని అల్లికెర ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి, పదవీ విరమణ చెందిన ఎంటిఎస్ ఉపాధ్యాయుని గొప్పతనం ఇది. అతను పనిచేసింది 8 నెలలు మాత్రమే. రోజు విద్యార్థులతో మమేకమై పాఠాలు బోధించారు. ప్రతిరోజు మాదిరిగానే ఈ రోజు కూడా ఉపాధ్యాయుడు రంగయ్య, పాఠశాలకు వస్తారని విద్యార్థులు ఆశించారు కానీ అక్కడ పాఠశాలలో పదవీ విరమణ చెందిన ఎంటిఎస్ ఉపాధ్యాయునికి ఎంఈఓ–1 భాస్కర్, ఎంఈఓ–2 చంద్రశేఖర్‌నాయుడు, సర్పంచు ముద్దరాజు ఇతర ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందిన రంగయ్యకు పూలమాలలు, శాలువాతో సన్మానించడంతో విద్యార్థులకు విషయం బయట పడింది. తమకు రోజు బోధించే ఉపాధ్యాయుడు రేపటి నుంచి మన పాఠశాలకు రారని, తమకు పాటాలు బోధించరని తెలియడంతో ఒక్కసారిగా విద్యార్థులు ఉపాధ్యాయున్ని చుట్టుముట్టి కన్నీళ్ల పర్యంతమవుతూ సార్ మాకు పాటాలు చె ప్పండి, మీరే కావాలి అని ఏడవడంతో సదరు ఉపాధ్యాయుడు సైతం వారితో కన్నీళ్ల పర్యంటమయ్యారు. అతను రెగ్యులర్ ఉపాధ్యాయులు కారు. ఇటీవల 98 డిఎస్సీలో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం ఇటీవలే ఎంటిఎస్ టీచర్లుగా నియమించింది. అతను కేవలం 8 నెలలు పని చేసినా విద్యార్థులతో విడదీయ రాని బంధాన్ని ఏర్పారచుకున్నారు. ఆ ఉపాధ్యాయుని పాటాలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని విద్యార్థులు తెలిపారు.

## మెగా డిఎస్సీతో నిరుద్యోగులను దగా చేసిన జగన్‌మోహన్‌రెడ్డి

### – మాట తప్పడం మడమ తిప్పడం జగన్‌రెడ్డికే చెల్లు

### – తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

మెగా డిఎస్సీతో నిరుద్యోగులను దగా చేసిన జగన్ మోహన్‌రెడ్డి అని తెలుగుదేశ ంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. గురువారం పట్టణంలోని ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ అంటూ ముఖ్యమంత్రి జగన్ సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని విమరి ్శంచారు. జగన్ అధికారం చేపట్టిన నాలుగేళ్ల 10 నెలల కాలంలో ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోలేదని ఇప్పుడు రాజకీయ ఎత్తుగడలో ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని ఆమె విమర్శించారు. అబద్దాలు, మోసం, వంచకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని దుయ్యబట్టారు. 2019 ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయని అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ ఇస్తా అని హామీ ఇచ్చారన్నారు. మూడు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని డిఎస్సీ పరీక్షలు ఇంకెప్పుడు నిర్వహిస్తారని ఆమె ప్రశ్నించారు. కేవలం ఎన్నికల కోసమే నోటిఫికేషన్ పేరుతో నిరుద్యోగుల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకట రమణ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు డివి.ఆంజనేయులు, మైనాటీ నాయకులు జపూరుల్లా ఖాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, గోరంట్ల టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, గుడిపల్లి మాజీ సర్పంచు రంగప్ప, త్రివేంద్రనాయులు రమణ చౌదరి, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, మారుతి ప్రసాద్, కౌన్సిలర్ గీత హనుమంతు, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ, కక్కల సాయిరెడ్డి, వాసుదేవరెడ్డి ,చిన్నపరెడ్డి పల్లి అంజినేయులు, ఓబులేష్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, క ఆర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్ సక్రమంగా జరుగలేదు..!

### – నింబగల్లు ఓటర్ల జాబితాలో కర్నూల్ కార్పొరేటర్ పేరు ఉండటమే ఇందుకు నిదర్శనం – రెండు దశాబ్దాల క్రితం వెళ్లిపోయిన వ్యక్తి పేరు జాబితాలో నేటికీ ఎలా ఉంటోందో చెప్పాలి – సంబంధిత బీఎల్ఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఏఈఆర్ఓ, తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీల సమావేశం దృశ్యం

ఉరవకొండ నియోజకవర్గంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 సక్రమంగా జరుగలేదని వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాపోయారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహశీల్దార్, ఏఈఆర్ఓ శ్రీధరమూర్తి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం జరుగగా బెలుగుప్ప, వజ్రకరూరు తహశీల్దార్లు ఓబులేసు, చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, విడపనకల్లు మండల సీనియర్ సహాయకులు యన్నప్ప, ఎన్నికలవిభాగం సీనియర్ సహాయకులు సాయి కృష్ణవంశీ టీడీపీ, కాంగ్రెస్, సీపీఎం పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కర్నూల్ నగరపాలన సంస్థలో 49వ వార్డుకు కార్పొరేటర్‌గా ఉన్న కృష్ణకాంత్ సోంపల్లి అనే వ్యక్తికి నేటికీ ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో ఓటు కొనసాగుతోందన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితమే ఆయన గ్రామం నుండి శాశ్వితంగా వలస వెళ్లిపోయినట్లు తెలుస్తుండగా నేటికీ అతనితోపాటు అతని కుటుంబ సభ్యుల ఓట్లు గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 147లో కొనసాగుతుండటం ఆశ ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. దీంతో ఆయనతో స్వరంకలిపిన టీడీపీనాయకులు తిప్పయ్య, మల్లి, విజయభాస్క ర్, మోపిడి గోవిందు, కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, ఇంద్రావతి ఓబులేసు మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో వారి ఓట్లను తొలగించే అవకాశం ఉన్నా సంబంధిత బీఎల్ఓ ఎందుకు తొలగించలేదని బీఎల్ఓను వెంటనే సస్పెండ్‌చేసి సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో చనిపోయినవారు, డబుల్ ఎంట్రీలు, చిన ్న చిన్న తప్పులైన పేరు తప్పులు, డోర్ నంబర్లలో తప్పులు, ఫోటో సరిగ్గా లేకపోవడం లాంటి వాటి విషయాల్లో బీఎల్ఓలతో తిరిగి సవరణ చేయిస్తున్నామని ఏఈఆర్ఓ శ్రీధరమూర్తి తెలిపారు. 18 సంవత్సరాలు వయసు దాటిన కొత్తగా ఓటు నమోదు కోసం వచ్చిన ఫారమ్–6 క్లైములు మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ స్టేషన్ల వారిగా చనిపోయిన వారి వివరాలు, డబుల్ ఎంట్రీ ద్వారా తొలగించిన ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఒక లిస్టు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. బెలుగుప్పలోని 185, 186, 187 పోలింగ్ బూత్‌లలో దాదాపు 2,500 మంది ఓటర్లు ఉన్నారని అయితే పోలింగ్ స్టేషన్‌కు కేవలం ఒకే ఒక చిన్నగేటు ఉండటంవల్ల ఓటర్లు వచ్చి పోవడానికి చాలా ఇబ్బంది అవుతుంది కనుక ఒక పోలింగ్ బూత్‌ను ప్రత్యేకంగా కేజీబీవీలోకి మార్పు చేయాలని తెలుగుదేశం పార్టీకు చెందిన బెలుగుప్ప మండల నాయకులు మల్లి, తిప్పయ్య కోరారు.

## కర్నూల్ నగరపాలక సంస్థ కార్పొరేటర్‌కు నింబగల్లులో ఓటు..!

### – స్పెషల్ సమ్మరీ రివిజన్–2023 పూర్తీ అయినా తొలగించని అధికారులు – 15 యేళ్ల క్రితమే కర్నూల్‌లో సెటిల్ అయిన కార్పొరేటర్ కుటుంబం

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త





నింబగల్లు ఓటరు జాబితాలో బూత్ నంబర్ 147లో క్రమ సంఖ్య 762లో ఓటు కలిగివున్న కార్పొరేటర్ సోంపల్లి కృష్ణ కాంత్



కృష్ణ కాంత్ (ఫైల్‌ఫోటో)

కర్నూల్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్‌గా ఉన్న సోంపల్లి కృష్ణకాంత్ ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో నేటికీ ఓటు హక్కు కలిగి ఉండటం విమర్శలకు తావిస్తోంది. ఆయన గ్రామం నుండి తల్లిదండ్రులతో కలిసి వెళ్లిపోయి కర్నూల్‌లో సెటిలై దాదాపు 15 సంవత్సరాలు గడిచిపోతున్నా ఆతనితోపాటు తల్లిదండ్రులు సుజాత, రమేష్‌ల ఓట్లు సైతం గ్రామ ఓటర్ల జాబితాలో అలాగే ఉంచడంపై దుమారం చెలరేగుతోంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్–2023) పటిష్టంగా, పారదర్శకంగా జరుగలేదనడానికి ఇదొక్క ఉదాహరణ చాలని రాజకీయ పార్టీల నాయకులు వాపోతున్నారు. వివరాలోకి వెళితే... నింబగల్లు గ్రామానికి చెందిన అవివాహితుడైన సోంపల్లి కృష్ణకాంత్ ప్రస్తుతం కర్నూల్ నగర పాలక సంస్థలో 49వ వార్డుకు అధికార వైకాపా నుండి కార్పొరేటర్‌గా ఉన్నారు. అయితే ఆయనకు నింబగల్లు గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 147లో సీరియల్ నంబర్ 762లో ఓటు (టిబిఒ0746653) కొనసాగుతోంది. శాశ్వితంగా వలస వెళ్లిన వారి ఓట్లను వారి ఆమోదం మేరకు ఏదో ఒక చోట ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇటీవలే జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలోనూ ఓటును తొలగించకుండా అలాగే కొనసాగిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నారు. సవరణ కార్యక్రమం లోపభూయిష్టంగా కొనసాగిందని ఒక వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓటు హక్కు కొనసాగుతున్నాయని కృష్ణకాంత్ కార్పొరేటర్ కాబట్టి విషయం సునాయాసంగా బయటకు వచ్చిందని రాజకీయ పార్టీల నాయకులు అంటున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్‌వైజర్, బీఎల్ఓలపై అధికారులు చర్యలు తీసుకొని కృష్ణకాంత్‌తోపాటు అతని కుటుంబ సభ్యుల ఓట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి ఓట్లను తొలగించాలని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

## తోపుడుబండ్ల కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### – సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సీపీఐ తాలుకా కార్యదర్శి మల్లికార్జునతో తోపుడుబండ్ల యూనియన్ నాయకులు

ఎండనక, వానన క, పగులు, రాత్రి తేడా లేకుండా తమ కుటుంబాలను పోషించుకోవడానికి కష్టపడి పనిచేస్తున్న తోపుడు బండ్ల కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో గురువారం ఏఐటీయూసీ అనుబంధ తోపుడు బండ్ల కార్మికుల యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జె.మల్లికార్జున మాట్లాడుతూ తోపుడు బండ్ల కార్మికులకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పూచికత్తు, వడ్డీలేని రుణాలను మంజూరు చేయాలన్నారు. కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, ప్రతి కార్మికుడికి ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. బీమా సౌకర్యం కల్పించాలని, ట్రాఫిక్ పోలీసుల వేధింపులను అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతి చెందిన తోపుడు బండి కార్మికుడు, మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన హనుమంతప్ప ఆత్మశాంతికై మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సమావేశంలో సీపీఐ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, తోపుడు బండ్ల కార్మికుల యూనియన్ నాయకులు చక్రధర్, గంగాధర్, చెన్నరాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చొరవ, ఎంపీ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి మార్గం

### -ఎంపీ, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన పాల్తూరు గ్రామస్థులు

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డికు దేవర ఆహ్వాన పత్రిక అందిస్తున్న పాల్తూరు గ్రామస్థులు

ఊరి దేవర వేళ విడపనకల్లు మండలం పరిధిలోని పాల్తూరు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి చొరవతో అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య 2 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. పాల్తూరు గ్రామంలో ఈనెల 7వ తేదీన జరిగే దేవమ్మ దేవి ఊరి జాతరకు ఎమ్మెల్సీను ఆహ్వానించడానికి వచ్చిన పాల్తూరు గ్రామస్థులు తాగునీరు తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వెంటనే స్పందించి గ్రామంలో నీటిని పంపింగ్ చేసే మోటార్ల మరమ్మతులు, ట్యాంకుల ద్వారా నీటి సరఫరాకు 3లక్షలరూపాయల వరకు ఖర్చు అవుతుందని నిధులు మంజూరు చేయాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్యకు ఫోన్ చేసి కోరారు. దీంతో ఎంపీ తలారి రంగయ్య స్పందించి తాను ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నానని ఊరి దేవర వేళ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడటానికి తన నిధుల నుండి 2 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దేవర సందర్భంగా ఉరవకొండ–బళ్లారి మధ్య పాల్తూరు మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఎమ్మెల్సీ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్సీ, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు గ్రామానికి చెందిన మహాలింగ, రామకృష్ణ, సుంకన్న, శ్రీనివాసులు, ఓబులేసు, రాముడు, షబ్బీర్, శీనా, మారయ్య, గోవిందు, రాజన్నస్వామి, మల్లప్ప, వన్నూరుస్వామి, కుబేర్‌గౌడ్, దివాకర్‌గౌడ్, నాగరాజు, బసవరాజు, చిన్న సుంకన్న, ఉరవకొండ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెర్ రమణయాదవ్, మాలాపురం కేశన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి..

### – దుకాణాల నిర్మాణానికి అధికారులు సహకరించండి – కోర్టు స్టే పేరుతో తప్పుడు రాతలు – ఆర్యవైశ్య యువజన సంఘం నేతలు

పెనుకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆర్యవైశ్య యువజన సంఘానికి సంబంధించిన స్థలంలో దుకాణాలు నిర్మిస్తుంటే కొందరు అడ్డగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయండి అని పెనుకొండ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని సర్వే నెంబర్ 393/5ఎ 1ఎ 10 సెంట్ల స్థలం ఉందన్నారు. వెచ్చం చలమయ్యకు చెందిన వంద ఏళ్లకు పైబడిన ఇల్లు ఈ స్థలంలో ఉందన్నారు. 1962లో ఏప్రిల్ 29న వెచ్చం చలమయ్య కుమారులు వెచ్చంరామయ్య, వెచ్చం క్షయ్య, వెచ్చం వెంకటాచలపతిలు ఆర్యవైశ్య యువజన సంఘంకు దానవీక్రమయం చేసి పెనుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించి ఇచ్చారని వారు వివరించారు. ఈ స్థలంలో ఆర్యవైశ్య యువజన సంఘం తరపున దుకాణాలు నిర్మించుకునేందుకు నగర పంచాయితీలో 6 ఫిబ్రవరి 2023 అనుమతి తీసుకున్నామన్నారు. అనుమతులు తీసుకున్న తర్వాత దుకాణాలు నిర్మాణానికి స్థలం శుభ్రం చేస్తుంటే కొందరు అడ్డగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వారికి ఈ స్థలానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి మా దగ్గర ఉన్న పత్రాలను ఇచ్చామన్నారు. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాడికి నాగరాజు, నామ రాధాస్వామి, గూండా రవి, గుండా శ్రీకాంత్, దేవతా వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉరవకొండ, బెలుగుప్ప తహశీల్దార్లకు ఘన సన్మానం

### -సేవలను కొనియాడిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



తహశీల్దార్లు జి.శ్రీధరమూర్తి, డి.ఓబులేసును సన్మానిస్తున్న రాజకీయ పార్టీల నాయకులు

త్వరలో జరుగనున్న లోక్‌సభ, శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కర్నూల్ జిల్లాకు బదిలీ అయిన ఉరవకొండ తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి, బెలుగుప్ప తహశీల్దార్ డి.ఓబులేసును వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన రాజకీయ పార్టీల సమావేశం అనంతరం ఇరువురు తహశీల్దార్లకు షాలువాలుకప్పి పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. అంకితభావంతో విధులు నిర్వహించే అధికారులు బదిలీ కావడం వెలితికాగా ఎన్నికల అనంతరం మళ్లీ వారు వారి స్థానాల్లోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిప్పయ్య, మల్లి, విజయభాస్కర్, మోపిడి గోవిందు, కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, ఇంద్రావతి ఓబులేసు, సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, వజ్రకరూరు ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయి క్రిష్ణవంశీ, విడపనకల్లు సీనియర్ సహాయకులు యన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## 25వేల ఖాళీలుంటే 6,100 టీచర్ పోస్టుల భర్తీకు డీఎస్సీ నిర్వహించనుండటం దారుణం

### – భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగులను మభ్య పెట్టడానికి కేవలం 6,100 టీచర్ పోస్టుల భర్తీకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్ వాపోయారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. గత 4 సంవత్సరాల నుండి ఊరిస్తూ వచ్చిన డీఎస్సీను ఇప్పటికైనా నిర్వహించాలని మంత్రి మండలిలో నిర్ణయించడం శుభ పరిణామమే అయినా పోస్టుల సంఖ్యను భారీగా కుదించడం సరైంది కాదన్నారు. ఎస్ఎఫ్ఐ మెగా డీఎస్సీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఎన్నో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి సీయం క్యాంపు కార్యాలయం ముట్టడి సైతం నిర్వహించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగావున్న డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు పదవీ విరమణ పొందే ఉపాధ్యాయ ఖాళీలను కూడా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా రెండేళ్ళు అప్రెంటీస్ విధానం తీసుకురావడం సరైంది కాదని ఈ విధానం ఎప్పుడో రద్దు అయిందని దాన్ని మళ్లీ తీసుకురావడం సరైంది కాదన్నారు. గడిచిన 4 సంవత్సరాల నుండి రాష్ట్రంలో 10 లక్షల మంది అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ న్యాయం జరగటానికి మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి వెంటనే విడుదల చేయాలి

### – ఏపీ జ్యుడీషియల్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ల నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ 12వ పీఆర్సీ కమీషన్లువేసి నాలుగు నెలలు గడిచిపోయినందున ఉద్యోగులకు ప్రభుత్వం మధ్యంతర భృతి 26శాతం (ఐఆర్) వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశోక్‌రెడ్డి, మహేష్, ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిత్యవసర ధరలు పెరిగిన దృష్ట్యా ఉద్యోగులకు సకాలంలో రావాల్సిన 12వ పీఆర్సీను వెంటనే అమలు చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నికల కోడ్ రాకముందే 12 పీఆర్సీ అమలు పర్చలేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఐఆర్ వెంటనే ఇవ్వాలన్నారు. బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో భృతిపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందని ఉద్యోగులందరూ ఎదురుచూడగా నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తి పరుస్తూ అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాన్ని బటన్ నొక్కి అమలు చేస్తున్నారని అలాగే ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీను అమలు చేయాలని కోరారు. ఈ విషయమై జనవరి 23న ఉరవకొండకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి వినతిపత్రం కూడా అందించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన సరెండర్ లీవులు మోత్తాలు, జీపీఎఫ్‌లోన్ మోత్తాలను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## మంత్రిపెద్దిరెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అశోక్‌కుమార్

గుడిబండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న వైకాపా నాయకులు

మండలకేంద్రంలో శుక్రవారం జరిగే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఏర్పాట్లను మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్‌కుమార్, వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక వైకాపా నాయకులు జిబి.శివకుమార్, డిఎల్ యంజారేగౌడ్, సర్పంచు కరుణాకర్‌గౌడ్‌లతో కలిసి సభాస్థలం ఏర్పాట్లను పరిశీలించారు. ఈక్రమంలో వారుమాట్లాడుతూ.. మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు అశ్వత్, తిప్పేస్వామి, జగదాంబ, కిష్టప్ప, యువనాయకులు యువరాజ్, గుడ్లదహళ్లి నాగరాజు, గిరిధర్, మల్లేష్, పిజె.రంగనాథ్, శివరాజ్, నటరాజ్, కరినింగ, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బాబు కుటుంబాన్ని పరామర్శించిన శశిభూషణ్, రొద్దం నరసింహులు

రొద్దం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



బాబు కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న శశిభూషణ్ రొద్దం నరసింహులు

మండల పరిధిలోని గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన బాబు నాన్న అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకుని పెనుకొండ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి తరపున ఆయన అల్లుడు శశిభూషణ్ ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసి హరీష్, మాజీ ఎంపిటిసి నాగరాజు, మాజీ డీలర్ అశ్వర్థ, ఎల్ఐసి గంగాధర్, జయప్ప, ఇమామ్, మున్వర్ ఖాన్, కిష్టప్ప, అంజినప్ప, సంజీవ,బాబు,నడిపన్న, గుజ్జల మైలారి, తిప్పన్న, మల్లికార్జున, అనిల్, సూరి, సానిపల్లి వెంకటేష్, తోటగెరి శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది– సవిత

రొద్దం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మృతి చెందిన రాము కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడకండి అంటూ సవితమ్మ ధైర్యం చెప్పింది. చిన్నకోడిపల్లి గ్రామానికి చెందిన చాకలి రాము గత ఆరు నెలల క్రితం మోటార్ బైక్ మీద ప్రమాద వశాత్తుపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన రాము ఆరోగ్యం వికటించి చనిపోగా విషయం తెలుసుకున్న సవిత చిన్న కోడిపల్లి గ్రామానికి చేరుకుని నమృతి చెందిన రాముకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేసింది. అంతేకాకుండా గోనె మేకలపల్లి గ్రామానికి చెందిన తేదేపా కార్యకర్త బాబు తండ్రి అనారోగ్యంతో చనిపోగా అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు వెంకటరామిరెడ్డి, టైలర్ ఆంజినేయులు, నరసింహులు, వీరాంజినేయులు, హనుమంతరాయుడు, మంజునాథ్ శ్రీనివాస్‌రెడ్డి సిద్దన్న లింగప్ప, తిమ్మయ్య, కృష్ణ, దేవరాజు, కదిరప్ప, గంగాధర్ తదితరులు కూడా నివాళులు అర్పించారు.

## తేదేపా ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

గుడిబండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నవీన్

గుడిబండ మండల కేంద్రంలోని లాయర్ శివకుమార్ ఇంటి ఆవరణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు నవీన్ మాట్లాడుతూ.. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైనికుడిగా పని చేస్తూ తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని, అదేవిధంగా తెలుగుదేశం అధినేత ప్రకటించిన ఆరు భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, లాయర్ శివకుమార్, బూదిపల్లి జయరామప్ప, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, కిష్టప్ప, వెంకటేష్, రామచంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

07ATP01_07ATP01.qxd 01-02-2024 PM 10:39 Page 1



## ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని ఏటిగడ్డన వున్న షంషీర్‌వలి సాహెబ్ దర్గాలో గురువారం నిర్వహించిన ఉరుసు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా దర్గా కమిటీ వారు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో దర్గా కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన డిఎస్పి శ్రీలత

**తనకల్లు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



వాహనాల రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పి శ్రీలత, ఎస్సై రాజశేఖర్

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ జాతీయ రహదారిపై డిఎస్పి, శ్రీలత, ఎస్సై రాజశేఖర్‌లు గురువారం వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నిడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వేసుకొని వాహనాలు నడపాలని, అతివేగంతో వెళ్ళరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వారికి జైలు శిక్ష విధించబడుతుందని వారన్నారు. ఆటోలు అధికంగా జనసంఖ్యను వేయకూడదని అలా చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడచూసినా ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయనీ, వాహనాన్ని జాగ్రత్తగా నడపాని డిఎస్పి శ్రీలక్ష్మీ తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో పేకాట ఆడుతున్న వారిని గమనించి వెంటనే మాకు నివేధిక అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి, ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎంల ఓటుపై ప్రజలకు అవగాహన సదస్సు



ఈవిఎం ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ రవికుమార్

**నల్లచెరువు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ఈవిఎం మిషన్‌ల ద్వారా ప్రజలకు స్వచ్ఛందంగా ఓటు ఏ విధంగా వేయాలని అనేదానిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం నందు ఎలక్ట్రానిక్ మిషన్ యొక్క పనితీరును ప్రజల సమక్షంలో ఎలక్ట్రానిక్ డెమో మిషన్‌ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈవియంలు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ప్రజల్లో ఓటు వేయడంతో ఏ బటన్ నొక్కడంతో ఏ సింబల్ మీద నొక్కారు ఆ సింబల్ కనబడుతూ ఆ ఓటు ఫీడింగ్ అవుతుందని, ఈవిఎం సెంటర్ ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ ప్రతి గ్రామాలలో వారి గ్రామ సచివాలయ పరిధిలోని ఆయా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చెర్లోపల్లి రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యం

**కదిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



లభ్యమైన మృతదేహం

రూరల్ మండల పరిధిలోని చెర్లోపల్లి రిజర్వాయర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహిధర్‌రెడ్డి మృతదేహం గురువారం లభ్యమైంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు నల్లమాడ మండలం బసంగారిపల్లికి చెందిన మహిధర్‌రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా అమడగూరు మండలం గుండువారి పల్లిలో విధులు నిర్వహిస్తున్నారు. చెర్లోపల్లి జలాశయంలో విగత జీవిగా పడి ఉన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసపలు ఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యుపిఎస్ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

## టిప్పుసుల్తాన్ శిలాఫలకానికి చెప్పుల హారం ఘటన

**- హుమయూన్‌ఖాన్ ఖండన**

**బళ్లారి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త**



హుమయూన్‌ఖాన్

రాయచూరు జిల్లా సిరవార పట్టణంలో బుధ వారం నాడు టిప్పుసుల్తాన్ సర్కిల్‌లో గల శిలా ఫలకానికి చెప్పుల హారం వేసి అవమానపరిచిన ఘటన ఖండనీయమని బళ్లారి జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్ తెలిపారు. బళ్లారిలో గురువారంనాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జనపర పాలన చేసిన మహారాజుగా, స్వాతంత్య్ర సమరయోధుడిగా టిప్పు సుల్తాన్ పేరిట గల శిలా ఫలకానికి అవమానం చేయడం విషాధకరమని పేర్కొన్నారు. తక్షణమే దుండగుల్ని అరెస్టు చేయడం ద్వారా హజరత్ టిప్పుసుల్తాన్ అభిమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నందున సమాజంలో అశాంతి, మతగలబాల సృష్టించేందుకు ప్రజల్లో మత విద్వేషాలు కలిగించే ఉద్దేశ్యంతో కొందరు దుండగులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నారని, అటువంటి వారిని ముందుగానే గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. ముస్లీం ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఒక మతానికి చెందిన వ్యక్తికి సంబంధించి కొన్నివర్గాల వారు ఇటువంటి హేయ కృత్యాలకు పాల్పడుతుండడం జరుగుతున్నదని, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఇంటెలిజెన్స్ శాఖ కార్యాచరణను విస్తృతం చేయాలని, ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో వివిధ సముదాయాల ప్రముఖులతో శాంతి సభలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే ఏ పార్టీ అయినా సరే సంఘసంస్థలైనా సరే అటువంటి నాయకులు, కార్యకర్తలపై నిఘా వేయడం ద్వారా మున్ముందు జరిగే ఆపదలను నిర్మూలించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తంగా కాకుండా అధికారులు, ప్రభుత్వం శ్రద్ధ వహించాలని తెలిపారు.

## గ్రామాల్లో యువచైతన్య బస్సుయాత్ర



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జెసి

**యాడికి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని గుడిపాడు, కుందనకోట, చింతలాయపల్లి, కమలపాడు, తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం యువచైతన్యబస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ తేదేపాను గెలిపించాలని కోరుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టబోయే పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మెకానిక్ లక్ష్మణ్, పెద్దసంఖ్యలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు లింగమయ్య

**యాడికి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రజకకాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ యాడికి మండల కేంద్రంలో దోబీఘాట్ స్థలాన్ని భూకబ్జాదారులు ఆక్రమిస్తే అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. చందన గ్రామంలో దోబీఘాట్ స్థలాన్ని కొందరు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, తూట్రాళ్లపల్లి, పుప్పాల గ్రామాల్లో దోబీఘాట్‌కు స్థలం కేటాయించకపోవడం వల్ల రజకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో దోబీఘాట్లు, బోర్లు స్థలాలు కేటాయించకపోవడం వల్ల కులవృత్తిపై ఆధారపడిన రజకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు దాటిన రజకులకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కొత్త దోబీఘాట్లు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో రజక వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, రజక వృత్తిదారుల జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, రాముడు, విశ్వనాథ్, చలపతి, వాసు, వెంకటేష్, బండల కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## గొడవలకు దూరంగా ఉండండి - సిఐ



గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ సుబ్రమణ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ వ్యక్తిగత దూషనలు, గొడవలకు దూరంగా వుండాలని సిఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏవైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు వుంటే మా సిబ్బంది 24 గంటలు అందుబాటులో వుంటారన్నారు. క్షణికావేశానికి గురై ఎలాంటి వాగ్వాదాలకు దిగరాదన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



శ్రీవారి సేవలో ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

**కదిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామిని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు శ్రీవారిని దర్శించుకున్నారు.

## బత్తలను కలిసిన వైకాపా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్



వైకాపా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఇన్‌చార్జ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**కదిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

వైఎస్‌ఆర్‌సిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జిఎస్ మగ్బుల్ అహ్మద్‌లు గురువారం ఆ పార్టీ బిసి రాష్ట్ర విభాగం అధ్యక్షులు బత్తల హరి ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ అంశాలపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో తమ గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు వారిని బత్తల హరిప్రసాద్, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఫరికి నజిమున్నీసా సాధిక్ తదితరులు ఉన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్‌ఐ



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**అమడగూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో గురువారం ఎస్‌ఐ బలరాం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుండి వచ్చిపోతున్న వివిధ వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఎస్‌ఐ వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్‌సి, లైసెన్స్ కలిగి వుండాలని, ఎవరైనా కర్ణాటక నుండి మద్యం సరఫరా చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, భాస్కర్, చంద్రహాస్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు స్వాతి నక్షత్రం పూజలు

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని ఒబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు యోగానందశర్మ అభిషేకాలు, అర్చనలు, తిరుమంజనసేవ తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందచేయనున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు తెలియచేశారు.

## టిడిపిలోకి పలువురి చేరిక



కందికుంటను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని పట్నం కొండమనాయునిపాళ్యం గ్రామాలకు చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ కందికుంట కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపట్ల సొంత పార్టీ నాయకులే విసిగిపోయి తెలుగుదేశం పార్టీలోకి వలసబాట పడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగూర్, శీనా, రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, పార్టీలోకి చేరిన వారు తదితరులు ఉన్నారు.



పార్టీలోకి చేరిన వారితో కందికుంట

## వైసిపి, బిజేపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక



తెలుగుదేశం పార్టీ నాయకులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



కండువకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న దృశ్యం

**తనకల్లు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పరాకువాండ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ నుండి కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి, బిజేపి పార్టీల నుండి టిడిపిలోకి చేరిన వారు మాట్లాడుతూ రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించాలని, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని, కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలని మీరందరూ సైనికులుగా పనిచేయాలని , మీ అందరికీ తోడుగా ఉంటామని వారన్నారు.

## కార్మికుల దీక్షకు పల్లె సంఘీబావం



మాట్లాడుతున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

స్థానిక తహశీల్దార్ కారా ్యలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు ఇంటి నివేశ స్థలాల కోసం చేస్తున్న రిలే దీక్షల్లో గురువారం 3వ రోజు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొని సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ వైసిపి పాలనలో భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశారన్నారు. ఇసుక కొరతను సృష్టించి ఆ రంగ కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. తెలుగుదేశం పేదల ప్రభుత్వం అని అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల అన్ని సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారన్నారు. గత టిడిపి పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి వైపు పరుగులు పెడితే వైసిపి రివర్స్ పాలనలో అన్ని రంగాలు తిరోగమణం వైపు తప్పటడుగులు వేస్తోందన్నారు. రాబోపు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని ఇంటి పంపి టిడిపి పట్టం కట్టాలని పల్లె వారిని కోరారు. పల్లె వెంట రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, పార్లమెంటరీ రైతు సంఘం మీడియా కో ఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, మైనార్టీ సెల్ చాంద్‌బాష, ఎంపీటిసి శ్రీనివాసులు, సర్పంచ్ శంకర్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఆరీఫ్‌ఖాన్, చౌట కిష్ట, షబ్బీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైకాపాకు అండగా పట్ర కులస్తులు

**- ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు**



సమావేశంలో మాట్లాడుతున్న పట్ర కులస్తులు

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మారుమూల గ్రామాల్లో వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్న పట్ర కులస్తులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను తొలగించడానికి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంతో కృషి చేయడం ఆయన కృషి కారణంగా ఎటువంటి మౌళిక వసతులు లేని తమ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు పక్కా ఇళ్లు, ఫించన్లు, సాగుభూముల పట్టాలు అందించారని ఆయన చేసిన కృషి కారణంగానే సమాజంలో పట్ర కులస్తులు గౌరవప్రదంగా జీవిస్తున్నామన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఒసిలుగా వున్న పట్ర కులస్తులను బిసి-ఎగా మార్చడం జరిగిందని తద్వారా తమ కులస్తులు రాజకీయంగా ఉన్నత స్థానానికి ఎదిగారని ఎంబిసి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంబిసి కార్యాలయంలో పట్ర కులస్తులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార క్రమంలో కొండగట్టుపల్లి సర్పంచు పాపయ్య మాట్లాడుతూ తమ కుల అభివృద్ధికి తమ నివాసాల గ్రామాల అభివృద్ధికి సాయం అందించిన వైకాపా పార్టీకి ఎల్లవేళలా రుణపడి వుంటామని అంతేకాకుండా మూడు రోజుల క్రితం కొంత మంది పట్ర కులస్తులు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరి మండలంలోని పట్ర కులస్తులు అందరూ తెలుగుదేశం పార్టీలో చేరాడనం హాస్యాస్పదమన్నారు. అన్ని రకాల సాయం అందించిన వైకాపాను పట్ర కులస్తులు ఎప్పుడూ మరవరని రాబోయే ఎన్నికల్లో పట్ర కులస్తులు ఏకతాటిపైకి వచ్చి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండగట్టుపల్లి ఉపసర్పంచు శేఖర్, దాదాపు 50 మంది పట్ర కులస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు

మండల పరిధిలోని ఇనగళూరు పంచాయితీ తువ్వకం పల్లి గ్రామానికి చెందిన నజ్జప్ప నాయుడు (65) అనే రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం తువ్వకంపల్లకి చెందిన వెంకటరామిరెడ్డి పొలంలో విద్యుత్ లైన్ తెగిపోయివడంతో విద్యుత్ తీగలు కింద పడ్డాయన్నారు. విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేసేందుకు వెంకటరామిరెడ్డి నజ్జప్పనాయుడుకు పోన్ చేసి పొలం వద్దకు రమ్మని పిలచాడన్నారు. ఈ క్రమంలో విద్యుత్ లైన్ మరమ్మత్తు చేస్తుండా విద్యుత్ ప్రసారం జరిగి నజ్జప్పనాయుడు అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. నజ్జప్పకుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

## నూతన వస్త్రాలు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అమడగూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని తుమ్మల, కొట్టువారిపల్లి గ్రామపంచాయతీల్లో తేదేపా సీనియర్ నాయకులు, శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న దళవాయి వెంకటనారాయణ, వడ్డె సిమెంట్ పోలన్నలు గురువారం మండలంలోని తుమ్మల గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటనారాయణపల్లిలో మంజునాథ్ ఆహ్వానం మేరకు పర్యటించి దాదాపు 500 కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకుని నేటి ప్రభుత ్వంలో వారు అనుభవిస్తున్న ఇబ్బందులను తెలుసుకుని వారి కష్ట సుఖాల్లో తాము అండగా వుంటామని భరోసా కలి ్పంచారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుని మన జీవితాల్లో వెలుగులు నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, ఇందుకూరుపల్లి ఉత్తన్న, ఎర్రవంకపల్లి గంగులప్ప, మల్కాపురం చిన్న వెంకటరమణ, అనంతపురం పుల్లప్ప, సాయి, వెంకటనారనాయణపల్లి గ్రామస్తులు వెంకటస్వామి, రేపన్న, చిన్న, రంగప్ప, డి.నాగముని, ఇ.గోవిందు, ఇ.నాగరాజు, ఇ.రమణప్ప, లక్ష్మీనారాయణ, ఆర్. రంగస్వామి, జై ఆంజనేయులు, సోమశేఖర్, చలపతి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

